# అల్లరి
ALLARI



## చెప్పుకోండి

- కళ్లు లేకపోయినా ఏడుస్తుంది. కాళ్లు లేకపోయినా నడుస్తుంది?

  **- మేఘం**
- ఇళ్లు లేని ఊళ్లు. నీళ్లు లేని సముద్రాలు?

  **- ప్రపంచ పటం**
- ఈగ ముసరని పండు!
  ఇంటిలో నుండు?

  **- నిప్పు**

## టంగ్ ట్విస్టర్స్

Give Papa
a proper cup
of coffee in
a copper
coffee cup

## రంగులేయండి





**చుక్కల ఆధారంగా బొమ్మ గీసి, రంగులు వేయండి.**

## మంచిమాట

నిజాయతీ, ప్రేమ, ఓర్పు మన అస్త్రశస్త్రాలైనప్పుడు.. ఈ ప్రపంచంలో ఏ శక్తీ మనల్ని అడ్డుకోలేదు.

**- స్వామి వివేకానంద**



## అమర్చండి



**బొమ్మ ఆధారంగా అక్షరాలను సరైన క్రమంలో అమర్చండి.**

G P A G T E L N

## బెంగాలీ కథ
# కాలునొప్పి

...✍ పత్తిపాక మోహన్

**అన్నట్లు..** చెప్పుడు మర్శిన! మన గోపాల్ బంద్ ఇకమతులల్ల అవ్వల్ దరి. కని.. సదువుడు అంతంతనే! రాత రాసుడు గుడ గట్లనే.. గోపాల్ రాశింది.. గోపాలే సదువాలె! ఆల్ల ఊర్ల ఒక ముసలమ్మ ఉంటుండేది. ఆమెకు ఒక్కడే కొడుకు. గా పిల్లగాడు పూరీకి అవుతల నూరూర్ల మైళ్ల దూరంల పనికి వోయిండు. మాలెస్క దినాల సంది ఉత్తరం రాలే. కొడుకు మీద పానం గొట్టుకొని.. మతలబు దెల్సుకుందామని గోపాల్ తానికి వోయింది ముసలమ్మ. ఆరం దినాల కెల్లి.. రేపు, మాపు అను కుంట బాతలు వెట్టవట్టిండు గోపాల్.

ఒక అయితారం పొద్దుగాలనే వోయి.. ‘‘గోపాలయ్యా! నువ్వు నా కొడుక్కు ఉత్తరం రాశిపెట్టాలె! ఇయ్యాల్ల నువ్వు రాశేదాంక నేను పోయేది లేదు!’’ అంట పట్టుబట్టింది. అట్టిట్ల తప్పిచ్చుకునెతందుకు మాలెస్క అబద్ధాలు, ముచ్చట్లు జెప్పిండు. అవ్వ అస్సలు ఇనలేదు. ఆఖరుకు.. ‘‘అవ్వా! నాకు కాళ్లనొప్పులు. నీ కొడుక్కు ఉత్తరం రాసుడు నాతోనిగాదు!’’ అంట జెప్పిండు. ‘‘ఉత్తరం శెయ్యి తోని రాసుడైతే.. కాళ్లనొప్పికి ఏమైతదంట!’’ అని అవ్వ అడిగెటాల్లకు.. ‘‘నువ్వన్నది నిజమే అవ్వా! నా రాత నాకే అర్థమైతది. ఉత్తరం రాశినంక.. నీ కొడుక్కు సదివి ఇనిపియ్యటానికి నేనే వోవాలే! నాకు కాళ్లనొప్పులాయె! గందుకే.. ఎవల తోనన్న రాయించుకో!’’

అంట అనేటాల్లకు అవ్వ తెల్లమొఖమేశింది.



## మీకు తెలుసా?

టైప్‌రైటర్‌లో అక్షరాలను టైప్ చేసేటప్పుడు ‘టక్‌టక్’ అంటూ శబ్దం వస్తుంది కదా! ఆ శబ్దాలతోనే సంగీతాన్ని సృష్టించే ఆర్కెస్ట్రా బృందం ఒకటి ఉంది. అమెరికాకు చెందిన ‘బోస్టన్ టైప్‌రైటర్ ఆర్కెస్ట్రా’ సభ్యులు.. టైప్‌రైటర్‌తోనే అద్భుతమైన సంగీత కచేరీలు నిర్వహిస్తుంటారు. ఆమధ్య ఒక ఆల్బమ్ తీసుకొచ్చారు కూడా.



## పద్యం - భావం

**మంత్రిగల వాని రాజ్యము**
**తంత్రము చెడకుండ నిలుచు దరచుగ ధరలో**
**మంత్రి విహీనుని రాజ్యము**
**జంత్రపు గీలూడినట్లు జరగదు సుమతీ!**

**భావం:** మంత్రుల సలహాతో పాలించే దేశంలో.. ప్రజలకు, పాలకులకు ఎటువంటి ఇబ్బందులూ కలగవు. ఆ రాజ్యం సుస్థిరంగా ఉంటుంది. అలాకాకుండా మంత్రి సలహాలు, సూచనలు తీసుకోకుండా పరిపాలించే రాజ్యం ఇబ్బందుల్లో చిక్కుకుంటుంది. యంత్రాలలో భాగాలు సులభంగా అటూ ఇటూ తిరగడానికి వీలుగా ఏర్పరచిన మర జారిపోతే.. ఆ యంత్రం ఎందుకూ పనికిరాదు. మంత్రి సలహా లేని రాజ్యం కూడా అంతే!